ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# ప్రతి మది పులకించింది గానమై...!



## షాద్ నగర్ లో అలరించిన "నా మది నిన్ను పిలిచింది గానమై"..



- అద్భుతం.. చిన్నారి "అక్షర" ప్రతిగీతం..
- అల్లు రామలింగయ్యను అనుకరిస్తూ అలరించిన కేపీ..
- ముఖ్య అతిథిగా సినీ నటుడు టార్జాన్, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,వెంకటేష్ గుప్తా..
- కార్యక్రమానికి హాజరైన కృష్ణ మహేష్ ప్రజాసేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి, ం
- మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ తదితర జర్నలిస్టులు..
- కొత్త గాయకులకు సైతం వేదికగా "కేపీ"మ్యూజిక్ ప్రజెంటేషన్..
- ఆకట్టుకున్న గాయనీ గాయకులు యాదగిరి,హరీష్ శర్మ,ఎంఎస్ఎన్, రమాదేవి,స్మిత, ప్రశాంతి
- నాలుగు గంటల పాటు అలరించిన గానా భజానా..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

లేలే బాబా నిదుర లేవయ్యా.. అంటూ ఆధ్యాత్మికతతో మేలుకొలుపు పాటతో ప్రారంభమై.. చిన్నారి నోటి వెంట "అక్షర" గానానందాలను పంచి.. అబ్బా ఇది ఏమి వాన అనుకునేలా.. గీతామృతాల జడిలో ముంచి.. రాజా ఓ రాజా.. రాణి ఓ రాణి అంటూ..నవ్వుల గిలిగింతలు పెట్టి..

ఆనందో్బ్రహ్మ అంటూ పాట గెలిచింది.. తెలుగుతో పాటు హిందీ సూపర్ హిట్ సాంగ్స్ కూడా నా మది నిన్ను పిలిచింది గానమై.. అన్నట్లుగానే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరి హృదయాలలో గానమై పులకరించింది.. ప్రాణమై పలకరించింది.. కేపీ మ్యూజిక్ ప్రజెంటేషన్ ద్వారా షాద్ నగర్ శివారులోని నాగులపల్లి రోడ్డులో గల స్వదేశీ రిసార్ట్స్ లో సోమవారం రాత్రి నాలుగు గంటల పాటు ఏకధాటిగా సాగిన నా మది నిన్ను పిలిచింది గానమై కార్యక్రమం ప్రతి ఒక్కరిని అలరించింది. జర్నలిస్ట్ కేపీ, యాదగిరి సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారి అక్షర తో పాటు,యాదగిరి, హరీష్ శర్మ, రమాదేవి,స్మిత, ప్రశాంతి, ఎమ్మెస్ఎన్ తమ పాటలతో ఆకట్టుకున్నారు. అదేవిధంగా వేదిక కొత్త గాయకులుగా పరిచయమైన షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి నేను పుట్టాను, టీఎన్జీవో నాయకుడు శ్రీహరి ఆనందో్బ్రహ్మ, నందిగామ శ్రీకాంత్ మువ్వలా నవ్వకలా తమ పాటలతో ఆకట్టుకోవడం కార్యక్రమంలో విశేషం.అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి టాలివుడ్ సినీ నటుడు టార్జాన్ లక్ష్మీనారాయణ, కేశంపేట మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి,కృష్ణ మహేష్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి,మాజీ మంత్రి వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, బిజెపి నేత కక్కునూరి వెంకటేష్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



### ప్రతి పాట.. పూల తోట..

ఒకవైపు అందమైన భావాలు కలిగిన పాత పాటలు, మరోవైపు యువతలో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపే కొత్త పాటలు కలగలిపి వండిన తెలుగు హిందీ తమిళ్ పాటల ఈ కార్యక్రమం నాలుగు గంటలకు వీక్షకులను కుర్చీల్లో కూర్చోబెట్టింది. చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు కార్యక్రమాన్ని ఆస్వాదించడం విశేషం. ముఖ్యంగా "కేపీ",అక్షర పాడిన చిలక జోస్యం చిత్రంలోని రాజా ఓ రాజా పాట ఎంతగానో అలరించింది. జర్నలిస్ట్ కేపీ (ఎండి ఖాజాపాషా) అల్లు రామలింగయ్య వాయిస్ లో,అక్షర ఎస్ జానకి వాయిస్ తో ఈ పాటను పాడిన తీరు చూపరుల చేత చప్పట్లు కొట్టించింది. మరోవైపు రెడ్డు రెడ్డు బుగ్గే రెడ్డు, గుం గుమాయించు కొంచెం, మువ్వలా నవ్వకలా ముద్దమందారమా, నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది, ఆనందో బ్రహ్మ, ఆకాశమా నీవెక్కడ, కూనలమ్మ కూనలమ్మ,గిరిలో లాహిరి,కిటుకులు తెలిసిన చిటపట చినుకులు, ఆకాశంలో ఒక తార,ఇది చెరగని ప్రేమకు శ్రీకారం, మల్లీ తీగకు పందిరి వోలే, గణనాయకాయ, లేలే బాబా నిదుర లేవయ్యా, ఇక హిందీ పాటలలో దేఖా ఏక్ ఖాబ్, తీర్చి టోపీ వాలే, పర్ దేశీ,తూ జబ్ జబ్ ముజుకో, లాంటి పాటలు రమాదేవి కేపీ పాడి అలరించారు. ఇలాంటివి ఎన్నో పాటలు ఆకట్టుకునేలా సాగాయి.ఇవి మాత్రమే కాకుండా హిందీ పాటలకు కూడా వేదికపై అవకాశం కల్పించారు.ఈ క్రమంలో ఆయా గాయకులు పాడిన పీచే టోపీ వాలే, దేక ఏక్ ఖాబ్ యే సిల్సిలే హువే,పర్ దేశీ..వంటి పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

### అక్షర అద్భుతః..

అతి చిన్న వయసులో పాటల రంగాన్ని ఎంచుకొని అద్భుతమైన పాటలతో అలరించిన ఘనత పదేళ్ల వయసున్న చిన్నారి అక్షర దక్కించుకుంది. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద (రంగధాముల) గ్రామానికి చెందిన యాదగిరి కూతురైన అక్షర ప్రతి పాటను ఒక సవాలుగా తీసుకొని చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రంగధాముల గ్రామానికి చెందిన గ్రామస్తులు అక్షరాలతో పాటు ఆమె కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.

### అలరించిన తండ్రి కూతుళ్లు..

రంగధాముల గ్రామానికి చెందిన యాదగిరి అతని పదేళ్ల కూతురు అక్షర ఇద్దరు వేదికపై పాటను కలిసి పంచుకోవడం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. వారిద్దరు పాడిన పాటలు విని చప్పట్లు కొట్టారు. ఇది చెరగని ప్రేమకు శ్రీకారం అంటూ తండ్రి కూతుర్లు ఆలపించిన ఈ గీతానికి మంచి స్పందన వచ్చింది. అదేవిధంగా అక్షర పాడిన తెలుగు హిందీ తమిళ పాటలకు కూడా ముద్దులయ్యారు.

### ప్రతి గీతం అద్భుతం..

ప్రతి జీతాన్ని అద్భుతమైన రీతిలో ఆలపిస్తూ గాయని గాయకులు ఎంతో ఆకట్టుకున్నారని సినీ నటుడు టార్జాన్ లక్ష్మీనారాయణ అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, "కేపీ" అన్న జర్నలిస్టుగా అయినా, కళాకారుడికి అయిన ఏ రంగంలోనైనా ప్రాణం పెట్టి పనిచేస్తాడని, దాని ఫలితం ఇప్పుడు ఇక్కడ కనిపిస్తుందని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలకు తన ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. చిన్నారి అక్షర పాడిన తీరును కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న తను అక్షరకు చేసేందుకు సహాయపడతానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి చక్కని కార్యక్రమానికి వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని,ప్రతి కళాకారుడు ప్రాణం పెట్టి పాటలు పాడి అలరించారని ప్రశంసించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల,శ్రవణ్ రెడ్డి దంపతులు పాటలు పాడిన కళాకారులను అభినందించి శాలువాలతో సత్కరించడం విశేషం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి,జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, సాయినాథ్ రెడ్డి, కృష్ణ,నరేందర్, మన్సూర్ అలీ ఖాన్,సలీం తదితరులు పాల్గొన్నారు.

### రంగ దాముల వాస్తవ్యులు చిన్నారి అక్షరకు సన్మానం చేశారు

చిన్నారి అక్షర, ఆమె తండ్రి యాదగిరి తదితర కుటుంబ సభ్యులను రంగధాముల గ్రామానికి చెందిన పెద్దలు రుషేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, చైతన్య రెడ్డి, కేశవాచార్యులు తదితరులు ఘనంగా సన్మానించారు. ఎంతో చక్కగా పాటలు పాడుతూ తమ గ్రామం పేరు నిలబెడుతున్నారని వారు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు.











